ఈ ఉగాది మీ ఆనందాల్ని రెట్టింపు చెయ్యాలి.
మీరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో
వర్ధిల్లాలని కోరుకుంటూ.

ఉగాది
శుభాకాంక్షలు




గురువారం 19-3-2026 | పేజీలు: 16

# అనారోగ్యం తో ట్రిబుల్ ఐ టి విద్యార్థినీ మృతి



- ఆగ్రహించిన విద్యార్థులు
- ఆందోళన తో అట్టుడికిన కళా శాల
- ఆర్ జే యు కే టి లో ఉద్రిక్తత
- నైతిక బాధ్యత వహిస్తూ విసి రాజీనామా
- విసి రాజీనామా ఆమోదించ వద్దని ఉద్యోగుల డిమాండ్
- రాజీనామా ఉపసంహరించు కున్న విసి గోవర్ధన్

9 లో

# యువత.. దేశ భవిత

- గంజాయి రహిత గ్రామం రాష్ట్రం దేశంగా మార్చాలి
- యువత దురలవాట్లకు దూరంగా ఉండాలి
- దేశ భవిష్యత్తు పునర్నిర్మాణంలో యువతే కీలక పాత్ర
- అంటీ డ్రగ్ న్యూరోటిక్ డీఎస్పీ సోమనాథన్
- భవిష్యత్తు భద్రమే ముద్దు-ఛిద్రం వద్దు
- మార్పుకు నాంది యువత
- సిఐ గురు స్వామి



5 లో

# గుంతల మయమైన గుండి రోడ్‌పై ఆసిఫాబాద్ ప్రజల ఆందోళన



5 లో

- రహదారి దుస్థితిపై జాతీయ రహదారిపై ధర్నా
- వాహనాల రాకపోకలకు అంతరాయం భారీ ట్రాఫిక్ జామ్
- హామీలు తప్ప చర్యలు లేవని ప్రజల ఆగ్రహం
- వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్

ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 18 ప్రజా జ్యోతి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రహదారి దుస్థితిపై పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ పట్టణ కేంద్రం నుంచి జాతీయ రహదారి వైపు వెళ్లే గుండి లింకేజీ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహనదారులు,

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక గుర్తింపు ఉద్యమం ప్రారంభం



**మంచిర్యాల,18, మార్చి (ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించేందుకు వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్. అనిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ చేతుల మీదుగా బుధవారం కరపత్రాలు, పోస్టర్లు, పాంప్లెట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో ఈ గుర్తింపు కార్యక్రమం ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగనుందని, ఆశా ఆరోగ్య కార్యకర్తల సమన్వయంతో అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించనున్నారని తెలిపారు. అధికారులు వివరించిన మేరకు కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల కలుగుతుందని, ఇది ప్రధానంగా చర్మం మరియు నరాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. ఈ వ్యాధి చాలా నెమ్మదిగా అభివృద్ధి చెందుతూ లక్షణాలు బయటపడేందుకు సుమారు 3 నుంచి 5 సంవత్సరాల సమయం పడుతుంది. కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని, దీనికి వయస్సు లేదా లింగ భేదం లేదని, ఇది వంశపారంపర్యం కాదని స్పష్టం చేశారు. ఇది శాపం లేదా పాపం కాదని, సరైన చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రారంభ దశలోనే గుర్తించి ఎం.డి.టి చికిత్స తీసుకుంటే అంగవైకల్యం లేకుండా కాపాడుకోవచ్చని సూచించారు. వ్యాధి లక్షణాలుగా చర్మంపై సహజ రంగు కంటే తక్కువ లేదా ఎరుపు, రాగి రంగులో మచ్చలు కనిపించడం, ఆ మచ్చలపై స్పర్శ లేకపోవడం, నొప్పి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ లక్షణాలు గమనించిన వారు వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలన్నారు.

## ఆర్టీసీ ఎస్డబ్ల్యూయూ రాష్ట్ర కమిటీ ఏర్పాటు



**మంచిర్యాల, 18, మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కాంగ్రెస్ ఐఎన్టీయూసీ అనుబంధ సంఘం అయిన ఎస్డబ్ల్యూయూ విస్తృతస్థాయి సమావేశం హైదరాబాద్‌లోని సంజీవరెడ్డి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ జి. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్టీసీ ఎస్డబ్ల్యూయూ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జి. సంజీవరెడ్డిని జాతీయ అధ్యక్షుడిగా, జక్కుల మల్లేశంను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ మహమూద్, కోశాధికారిగా అబ్రహం ఎంపికయ్యారు. నూతన రాష్ట్ర కమిటీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాధాన్యం లభించింది. ఈ జిల్లాకు చెందిన నలుగురికి కమిటీలో చోటు కల్పించారు. మంచిర్యాల నుంచి వీ.బీ.రావు సహాయ కార్యదర్శిగా, నాగరాజు జాయింట్ సెక్రటరీగా ఎంపికయ్యారు. ఆదిలాబాద్ డిపోకు చెందిన వందన ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, ఆసిఫాబాద్ నుండి శ్రీనివాస్ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎస్డబ్ల్యూయూ సంఘం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం, పెండింగ్ సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని పోరాటం కొనసాగిస్తామని అ న్నారు. సంఘాన్ని బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల ఐక్యతను మరింత పెంపొందించడమే లక్ష్యమని, ప్రతి ఉద్యోగి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. కొత్త కమిటీ సమర్థవంతంగా పనిచేసి కార్మికులకు న్యాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను పరిచయ కార్యక్రమం లో కలిసి వివరించారు.

## షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

**మంచిర్యాల, 28 మార్చి (ప్రజా జ్యోతి):** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక స్థితిని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో భాగంగా రవాణా రంగంలో ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన ఈవీ టూ వీలర్లను 90 శాతం సబ్సిడీతో, 10 శాతం బ్యాంకు రుణంతో సగటు యూనిట్ ధర 1 లక్షగా 185 యూనిట్లు అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఈవీ త్రిచక్ర వాహనాలు (సరుకు/ప్రయాణికుల రవాణా) 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు రుణంతో సగటు యూనిట్ ధర 3 లక్షలుగా 91 యూనిట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు అనుబంధ పథకాల కింద 60 శాతం సబ్సిడీ, 40 శాతం బ్యాంకు రుణంతో 3 లక్షల నుంచి 7 లక్షల వరకు 19 యూనిట్లు అందించను న్నట్లు వివరించారు. ఈ పథకాల కోసం అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్/ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పాటుకు అనంతరం జారీ చేయబడినది), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలి. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల లోపు ఉండాలని, వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 50 సంవత్సరాలు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాలు ఉండాలన్నారు. రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. గిగ్ వర్కర్లు, పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి, బోరు బావి, నీటి లభ్యతపై గ్రామ కార్యదర్శి ధ్రువీకరణ అవసరం. దివ్యాంగుల కోసం సదరం సర్టిఫికెట్ సమర్పించాలని, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ లోపు ఓబీ ఎంఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## పాఠశాలలు మత సమరస్యానికి ప్రతీకలు

**మంచిర్యాల, 18,మార్చి (ప్రజా జ్యోతి):** మత సామరస్యాన్ని పెంపొందించే దిశగా మంచిర్యాల లక్ష్మీనగర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ఉగాది, రంజాన్ పండుగలను ఘనంగా, ఏకతాటిపై బుధవారం నిర్వహించారు. ఈ వేడుకలు పాఠశాలలో ఆనందోత్సాహ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ వేడుకల సందర్భంగా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఉగాది పచ్చడి, రంజాన్‌కు ప్రత్యేకమైన షీర్‌ఖుర్మాను విద్యార్థులు, సిబ్బంది కలిసి ఆస్వాదించారు. భిన్న మతాల పండుగలను కలిసి జరుపుకోవడం ద్వారా ఐక్యత, సహనం వంటి విలువలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాలల ఏజీఎం అరవింద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలు కేవలం విద్యనే కాకుండా సామాజిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలవాలని అ న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అయూబ్, తెలుగు ఉపాధ్యాయురాలు పద్మ విద్యార్థులకు ఉగాది, రంజాన్ పండుగల ప్రాముఖ్యతను వివరించి, పరస్పర గౌరవం, మత సామరస్యాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పండుగల ఆనందాన్ని పంచుకున్నారు.

## ఉగాది పర్వదినాన పంచాంగ ఆవిష్కరణ మేయర్ ధరణి మధుకర్ చేతుల మీదుగా ఘనంగా కార్యక్రమం

**మంచిర్యాల, 18, మార్చి ( ప్రజా జ్యోతి ):** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవైష్ణవ సేవా సంఘం, మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్ చేతుల మీదుగా నిర్వహించడం విశేషం. కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ గోవర్ధనగిరి అనంతాచార్యులు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి శ్రీమాన్ ఆచి వెంకటరమణాచార్య, కోశాధికారి కనగర్తి శ్రీనాథాచార్య, రాష్ట్ర కార్యదర్శి కొదుమగుళ్ళ సత్యనారాయణాచార్య పాల్గొన్నారు. జిల్లాలోని శ్రీవైష్ణవ భాగవతోత్తములు సుమారు 50 మంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ పంచాంగ ఆవిష్కరణ అనంతరం శ్రీవైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో మేయర్ ధర్ని మధుకర్‌ను సన్మానించగా, వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు రాచకొండ గోపాల్ రావు, సూదమల్ల హరికృష్ణ, చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

‹ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 18, మార్చి ( ప్రజా జ్యోతి ) :** 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. బెల్లంపల్లి పట్టణంలో గల బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠ్యాంశాలలో వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల కొరకు వేసవిలో సమ్మర్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో పాటలు, ముత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రామ్ నగర్ ప్రాంతంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం



కన్నేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి వార్షిక పరీక్షల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధులలో సమయపాలన పాటించాలని తెలిపారు. కార్యాలయ టైపిస్ట్ ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు కావడంపై షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారిని ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ, భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలలోని భోజనశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. ఆర్.ఓ. ప్లాంట్ ను పరిశీలించి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

# 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలి

**ంచిర్యాల, 18 మార్చి (ప్రజా జ్యోతి):** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య సూచించారు. మంచిర్యాల పట్టణంలో కొనసాగుతున్న కార్యక్రమాల పురోగతిని మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌తో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల భాగంగా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9 వ డివిజన్‌లో పర్యటించిన ఆయన పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. శుభ్రత పనులపై స్థానిక ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా కాలువలు పొంగిపొర్లడంతో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, నిర్మాణ నిబంధనలను లబ్ధిదారులకు స్పష్టంగా వివరించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం, సీతారాంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థులకు అందుతున్న మెనూ, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాస స్థితిని తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అర్థమయ్యే విధంగా బోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు సంబంధించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# శ్రీరాంపూర్ ఏరియా ఆడిట్ సమావేశం

**మంచిర్యాల, 18 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు సంబంధించిన ఆడిట్ సమావేశాన్ని బుధవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్ అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆడిట్ రికవరీలు, పెండింగ్ ఆడిట్ మెమోలు, హౌస్ బిల్డింగ్ లోన్ వడ్డీ, రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌ల పరిస్థితిపై ప్రధానంగా చర్చించారు. ఏరియాలోని అన్ని గనులు, సిహెచ్పీలు, ఆస్పత్రుల్లో మొత్తం 35 ఆకస్మిక తనిఖీలు, వివిధ కార్యాలయాల్లో 15 సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్లు నిర్వహించినట్లు ఆడిట్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (ఇంటర్నల్ ఆడిట్) ఎం. దామోదర్ రావు, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, శ్రీరాంపూర్ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, అన్ని గ్రూపుల ఏజెంట్లు, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, గనుల మేనేజర్లు, సీనియర్ పీఓ సురేందర్, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో ముందస్తు ఉగాది సంబరాలు

**దండేపల్లి, మార్చి 18 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో బుధవారం ఉగాది వేడుకలను ముందస్తుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలకు ప్రతీక అయిన షడ్రుచుల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మన సంప్రదాయాలను, పండుగల వెనుక ఉన్న అంతరార్థాన్ని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామగిరి రమేష్ మాట్లాడుతూ. విద్యార్థులు తెలుగు సంస్కృతిని గౌరవిస్తూ, కొత్త ఉత్సాహంతో తమ విద్యా లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే 'శ్రీ పరాభవ' నామ సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలంపాట రద్దు చేయాలి లేబర్ కోడ్స్‌పై అసెంబ్లీ తీర్మానం పంపాలి

మంచిర్యాల, 18, మార్చి (ప్రజా జ్యోతి): సింగరేణిలో ఉన్న బొగ్గు బ్లాక్‌లను వేలంపాటకు పెట్టే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని, అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి టి. మనీ రామ్ సింగ్ డిమాండ్ చేశారు. టీఎన్‌టీయూసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనుల కార్మికోద్యమానికి 126 సంవత్సరాల గొప్ప చరిత్ర ఉందని, ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాల ఫలితంగానే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులు, సౌకర్యాలు వచ్చాయని గుర్తుచేశారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కొంగుబంగారంగా నిలిచిన సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ దిశగా నెట్టే ప్రయత్నాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. సంస్కరణల పేరుతో సింగరేణిలో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయని, భూగర్భ గనుల స్థానంలో ఓపెన్ కాస్ట్ గనులు పెరగడంతో ఉపాధి అవకాశాలు క్షీణిస్తున్నాయని విమర్శించారు. గతంలో హక్కుల కోసం పోరాడిన గని కార్మిక వర్గం ఇప్పుడు తగ్గిపోవడం, హక్కుల కోసం గొంతు విప్పిన వారిపై చర్యలు, సస్పెన్షన్లు సాధారణం మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మికుల పక్షాన నిలవడంలో విఫలమయ్యాయని, ప్రభుత్వాల పారిశ్రామిక విధానాలపై గట్టిగా పోరాడలేకపోయాయని ఆయన ఆరోపించారు.



దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నా, కేవలం నామ మాత్రంగా బంద్ పిలుపులు ఇచ్చి బాధ్యత తప్పించు కుంటున్నాయని విమర్శించారు. సింగరేణిలో కూడా ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్‌ను అడ్డు కోలేకపోయారని, బొగ్గు బ్లాక్‌ల వేలంపాటలను నిలిపివేయడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడిన కొన్ని సంఘాలు ఇప్పుడు కేంద్ర విధానాలకు మద్దతు ఇవ్వడం ద్వారా తమ అసలు స్వరూపాన్ని బయట పెట్టాయని అన్నారు. సింగరేణిలో ఉన్న బొగ్గు బ్లాక్‌లను వేలంపాటకు పెట్టకుండా నేరుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వేలంపాటలో పాల్గొనకుండా, రాష్ట్ర హక్కులను కాపాడేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పేరుతో పండుగల సమయంలో ఇబ్బందులు కలిగిస్తున్నారు

మంచిర్యాల, 18 మార్చి (ప్రజా జ్యోతి): మంచిర్యాల నగరంలో రోడ్డు విస్తరణ, అభివృద్ధి పేరుతో హిందువుల పండుగల సమయంలో వ్యాపారస్తులు, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను బుధవారం ఆయన బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం వల్ల ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రేపటి ఉగాది పండుగ తర్వాత రంజాన్, అనంతరం శ్రీరామనవమి వంటి ముఖ్య పండుగలు ఉండగా, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా పనులు చేపట్టడం సరికాదని విమర్శించారు.బీజేపీ పార్టీగా తాము ఇక్కడ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, కానీ పనులు ఒక వ్యవస్థ ప్రకారం జరగాలన్నారు. ముందుగా నోటీసులు ఇచ్చి సమయం ఇస్తే వ్యాపారస్తులు అవసరమైన ఏర్పాట్లు



చేసుకునే అవకాశం ఉండేదని అన్నారు.రోడ్డు మార్కింగ్ ప్రక్రియలో కూడా స్పష్టత లేకుండా మూడుసార్లు మార్పులు చేసి, కొన్ని గంటల్లోనే కూల్చివేతలు ప్రారంభించడం వల్ల వ్యాపారులకు తీవ్ర నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ తాగునీటి సదుపాయం కూడా లేకపోవడం పరిస్థితి తీవ్రతను చూపుతోందన్నారు. స్థానిక నాయకులు రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని, ప్రజాస్వామ్య విలువలను పాటించడం లేదని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనులు చేపట్టే ముందు టెండర్లు పిలవడం, అనుమతులు తీసుకోవడం వంటి విధానాలు పాటించాలని సూచించారు.

# మంచిర్యాలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం.. చల్లబడిన వాతావరణం

మంచిర్యాల, 18, మార్చి (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లాలో బుధవారం వేకువజాము నుంచే వర్షం ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు జల్లులు జిల్లా వ్యాప్తంగా కురిశాయి. గత కొద్దిరోజులుగా తీవ్ర ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనాన్ని కలిగించింది. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. గాలుల ప్రభావంతో కొన్ని చోట్ల చెట్లు వంగిపడగా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. రహదారులపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కారణంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వేసవి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. రైతులకు ఈ వర్షం కొంత ఊరట ఇచ్చింది. వేసవి పంటలకు తగిన తేమ లభించడంతో పంటలకు మేలు జరుగుతుందని వ్యవసాయ నిపుణులు తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాబోయే రెండు రోజుల పాటు ఎండ ప్రభావం తక్కువగా ఉండి, వాతావరణం చల్లగా కొనసాగే అవకాశముందని అధికారులు వెల్లడించారు.



# సరదా ఈత ప్రమాదం: పిల్లలను జాగ్రత్తగా చూడాలి జిల్లా ఎస్పీ హెచ్చరిక

ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 18 ప్రజా జ్యోతి : ఆసిఫాబాద్ జిల్లాలో సరదా కోసం ఈతకు వెళ్లే సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు. పాఠశాల విద్యార్థులకు ఒంటిపూట బడులు ప్రారంభమైన ఈ సమయంలో పిల్లలు చెరువులు, బావులు, కాలువల వద్దకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. పిల్లలు ఎప్పుడూ పెద్దవారి సమక్షంలోనే ఈతకు వెళ్లాలని, ఒంటరిగా నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి లోతు తెలియక జారి పడే ప్రమాదాలు అధికంగా ఉన్నాయని హెచ్చరించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే సరదా కోసం వెళ్లిన ఈత ప్రాణాపాయంగా మారే అవకాశం ఉందన్నారు. పిల్లలు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన వారని పేర్కొంటూ, వారి భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. ఈత నేర్పించాలనుకుంటే కూడా తల్లిదండ్రులు లేదా బాధ్యత గల పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని చెప్పారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడంకన్నా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని ఎస్పీ నితిక పంత్ స్పష్టం చేశారు. పిల్ల భద్రత కోసం తల్లిదండ్రులు, గ్రామస్తులు సమష్టిగా అప్రమత్తంగా ఉండాలని, వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచి చదువు మరియు సానుకూల కార్యకలాపాలపై దృష్టి పెట్టేలా చేయాలని పిలుపునిచ్చారు



# అత్యధిక బిడ్‌తో పెందోర్ వినేష్‌కు వారసంత హక్కులు

కెరమెరి మార్చి 18.ప్రజా జ్యోతి : కెరమెరి మండల కేంద్రంలో నిర్వహించే వారసంత వేలం బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెందోర్ ఆనందరావు ఆధ్వర్యంలో జరిగింది. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ వారసంతకు సంబంధించిన వేలం ప్రక్రియలో మొత్తం 10 మంది పాల్గొన్నారు. ఈ వేలంలో పెందోర్ వినేష్ అత్యధికంగా రూ. 3.75 లక్షలు (మూడు లక్షల డెబ్బై ఐదు వేలు) పలికి వారసంత హక్కులను దక్కించుకున్నారు. గ్రామపంచాయతీ ఆదాయానికి ఈ వేలం ముఖ్య వనరుగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సాయిరాం, పంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ వెంకన్న, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు రాజ్ కుమార్, మాన్కు శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్యాయం.

--రైతు భరోసా ఏమైంది?
--ఎరువుల కోసం రైతుల పాట్లు
--అన్ని వర్గాలకు న్యాయం చేయాలి
-- మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు.



**లక్షెట్టిపేట, మార్చి 18(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్యాయం జరుగుతుందని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులను, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందనిఆయన అన్నారు. బుధవారం పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల అమల చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు వాటిని మర్చిపోయారని మండిపడ్డారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి అందరూ దీనికి బాధ్యులేనని ధ్వజమెత్తారు. రైతులను గోస పెడుతున్న ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండదని మండిపడ్డారు. ఇప్పటికే ఒక విడత రైతు భరోసాను ఎగొట్టి రైతులకు అన్యాయం చేశారన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలను విస్మరించి పాలన చేయడం సబబు కాదని విమర్శలు గుప్పించారు. 10 వేల మంది రైతులతో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డ్స్ ద్వారా రైతు భరోసా, ఇతర హామీలు నెరవేర్చాలని కోరుతూ పోస్ట్ చేశామన్నారు. అంతేకాకుండా ఎరువుల కోసం గత ప్రభుత్వంలో ఏనాడైన రైతులు ఇబ్బంది పడిన దాఖలాలు ఉన్నాయా? ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అన్ని వర్గాలకు అన్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు, మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు తిప్పని లింగయ్య, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, సర్పంచ్ ఎల్తపు సుధాకర్, రవి, తిరుపతి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రంజాన్ ఈద్గా స్థలం పరిశీలన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 18 ప్రజా జ్యోతి :** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించుకునే ఆసిఫాబాద్ పట్టణంలోని ఈద్గా స్థలాన్ని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరిశీలించారు. పండుగ రోజున పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొననుందని ఉద్దేశిస్తూ, అవసరమైన ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని ఆమె సూచించారు. డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క రంజాన్ పండుగ శాంతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, అందరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాపర్తి కార్తీక్, రాజంపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు గులాం జావిద్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబేద్ బిన్ యహియా (తారీక్), అబ్బు భాయ్, కాశిఫ్ హష్మీ (ఇమ్రాన్), ఎజాజ్ (తాజ్), మెహ్రాజ్, నూర్ నగర్ నాయకులు ఏం డీ జమీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ ఆలయాన్ని రక్షించాలి: ఎమ్మార్పీఎస్ నేతల డిమాండ్

అసిఫాబాద్ పూజా స్థలాలపై దాడి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 18 పేజా జ్యోతి :** అసిఫాబాద్ జిల్లాలో ఆదివాసుల చరిత్రకు ముఖ్యమైన అంకమ్మరాజు సమాధి మరియు వీర హనుమాన్ ఆలయం ఇటీవల అపవిత్రం చేయబడిన ఘటనలతో కలకలం రేపాయి. స్థానిక ఆదివాసులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చరిత్ర ప్రకారం, క్రీస్తు శకం 1700వందలలో ఆసిఫాబాద్ ప్రాంతంలో అంకమ్మరాజు అనే ఆత్రం వంశీయ రాజు పాలించారు. ఆయన పాలనలో గోల్కొండా నవాబులు, బహుమనీ సుల్తాన్లు ఆ ప్రాంతంలో అధికారంలో ఉన్నారు. మరణానంతరం, అంకమ్మరాజు సమాధి ఆసిఫాబాద్ పట్టణంలోని జనగాం నడిబొడ్డున ఏర్పాటు చేయబడింది. ప్రతి సంవత్సరం స్థానిక ఆదివాసులు ఈ సమాధిని ప్రత్యేక పూజలతో ఆరాధిస్తున్నారు. సమాధి ప్రాంగణంలో వీరాంజనేయ స్వామి విగ్రహం కూడా ఉంది. కానీ, ఇటీవల అంకమ్మరాజు వీర హనుమాన్ ఆలయాన్ని అపవిత్రం చేయడం, దుండగులు గోడలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి.

# రిటైర్ అవుతున్న చిప్పకుర్తి లక్ష్మణ్ సేవలు ప్రశంసనీయము

ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీరాంపూర్ ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 18, మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణిలో రిటైర్ అవుతున్న ఉద్యోగి చిప్పకుర్తి లక్ష్మణ్ సేవలు ప్రశంసనీయమని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీరాంపూర్ ఉపాధ్యక్షులు కొనియాడారు. బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లక్ష్మణ్ సేవలను ప్రశంసించారు. చిప్పకుర్తి లక్ష్మణ్ వివిధ గనుల్లో అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ, సి ఎస్ పి సి హెచ్ పి విభాగంలో మెకానికల్ ఫోర్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ 40 సంవత్సరాల పాటు సంస్థకు విశిష్ట సేవలందించారని అన్నారు. తన సేవా కాలంలో క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే నైపుణ్యం, సహచరులతో అనుబంధం, పనిపై అంకితభావం వంటి లక్షణాలతో అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు, ఏ రిలే సూపర్వైజర్లు, ఇంజనీర్లు, కార్మికులు పాల్గొని లక్ష్మణ్ సేవలను ప్రశంసిస్తూ శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, లక్ష్మణ్ సేవలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ, రిటైర్మెంట్ అనంతరం ఆయన ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 18 ప్రజా జ్యోతి :** జిల్లా కలెక్టర్ హరిత బుధవారం జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రానికి అకస్మిక తనిఖీ నిర్వహించారు. పరీక్షా కేంద్రంలో పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలొప్పకుండా ప్రశాంతంగా నిర్వహించాల్సిన దిశగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 38 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 6,948 మంది విద్యార్థులు ఈ వార్షిక పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, సరైన వెలుతురు ఏర్పాట్లు జాగ్రత్తగా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షల సందర్భంలో వైద్య సిబ్బంది ఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచమని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లాలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రతి కేంద్రానికి నియమించబడి, సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు విధులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. కలెక్టర్ హరిత, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకీ లోనుకావకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు



# నవోదయ కి ఎంపికైన స్లేట్ విద్యార్థులు.

**జన్నారం,మార్చ్18(ప్రజాజ్యోతి):** నవోదయ ఫలితాల్లో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎల్ సహస్ర,ఎల్ శైనిక, టి శ్రీహర్షిని లు,స్లేట్ హై స్కూల్ కు చెందిన జె రిషికేశ్ లు ఎంపికైనట్లు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.నవోదయ కు ఎంపికైన విద్యార్థులను చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. లిటిల్ హార్ట్స్ పాఠశాల నుండి ఒక్కరు జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ పాఠశాలకు చెందిన లకావత్ రెడ్డి నాయక్ అనే విద్యార్థి నవోదయకి ఎంపికైనట్లు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మెన్ ఎర్ర చంద్ర శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని చైర్మెన్ ఎర్ర చంద్ర శేఖర్ తో పాటు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళల సబ్ కోటాకై విస్మరిస్తున్న కాంగ్రెస్, విపక్షాలు



**మంచిర్యాల, 18, మార్చి ( ప్రజా జ్యోతి ):** 78 సంవత్సరాలుగా స్వాతంత్రము వచ్చినప్పటినుంచి అగ్రవర్ణాలకు ఊడిగం చేస్తున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ, జాతీయ విపక్ష పార్టీలు ఇప్పటికీ బీసీ సమాజ హక్కుల గురించి అణచివేత ధోరణిలోనే ఉండడం విచారించదగ్గ విషయమని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు హైకోర్టు న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య అన్నారు. బుధవారం సమావేశాలు మాట్లాడుతూ, 2023 సెప్టెంబర్ లో ఆగమేఘాల మీద బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉరుకులు పరుగులతో రెండు రోజులు ప్రత్యేకంగా పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి మహిళా బిల్లును ఆమోదింప చేయడం జరిగిందని,అది అమలు చేయదానికి 2027 గా నాలుగు సంవత్సరాల వ్యవధిని తీసుకున్నా రన్నారు. ఇప్పుడు 2027 లో అమలు చేయనున్న మహిళా రిజర్వేషన్ బిల్లును అందులో బీసీ మహిళలకు సబ్ కొటాగా అర్థశాతం అనగా 33 శాతం బీసీ మహిళ రిజర్వేషన్ బిల్లులో 16 1/2 శాతం బీసీ మహిళలకు రిజర్వేషన్ సబ్కోటాగా కేటాయించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు.ఇప్పుడు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి అమలు చేయటానికి సిద్ధపడుతున్న సమయంలో అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తను ఇచ్చిన స్టేట్మెంట్లో బీసీల ప్రస్తావన లేకుండా కేవలం ఎస్సీ ఎస్టీల గురించే ప్రస్తావించడం దేశంలోని 80 కోట్ల బీసీల మనోధైర్యాన్ని దెబ్బతీసినట్లుగా ఉన్నదన్నారు. 2024 ఎన్నికలలో జనగణన ప్రస్తావనతో 100 పార్లమెంటు సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో జరుగనున్న 2029 ఎన్నికలలో సింగిల్ డిజిట్ తో మొత్తానికే తుడిచి పెట్టుకొ పోయే పరిస్థితిని కాంగ్రెస్ వాళ్లు చేతులారా స్వాగతిస్తున్నట్టుగా ఉన్నదన్నారు.ద 2029లో ఎన్నికలలో బలమైన మెజారిటీ సాధించాలంటే స్వతంత్ర భారత దేశంలో గల 145 కోట్ల జనాభాలో బీసీ హక్కుల గురించి చట్టసభల్లో రిజర్వేషన్ల గురించి విద్య ఉద్యోగాలు ప్రమోషన్లలో రిజర్వేషన్ల గురించి పోరాడితేనే కాంగ్రెస్ పార్టీకి మనుగడ ఉంటుంది లేకుంటే సింగిల్ డిజిట్ స్థానాలు గెలిచే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నామని తెలిపారు. బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి, మూల రేణుక భాస్కర్ గౌడ్, బాలమణి ఫోతు విజయ శంకర్, పాల్గొన్నారు.

# గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత**



**మార్చి18, 2026:(ప్రజా జ్యోతి) సిర్పూర్(టి)నియోజకవర్గ ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో గృహ అవసరాలకు వినియో గించే డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను వాణిజ్య పరమైన అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల కొరత లేదని, డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హోటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు ఎట్టి పరిస్థితులలో డొమెస్టిక్ సిలిండర్ లను వినియోగించకూడదని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులతో కూడిన ఎన్ఫోర్స్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. డొమెస్టిక్ సిలిండర్ లను వాణిజ్యపరంగా వినియోగించినా నిల్వ ఉంచినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు,అనాధ ఆశ్రమాలకు కమర్షియల్ సిలిండర్ల కొరతలేదని తెలిపారు

# ప్రేమించి గర్భం దాల్చిన సమ్మక్క పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు



**ప్రజాజ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని పెంచికల్పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన సమ్మక్కను గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించి నమ్మించి మోసం చేసి గర్భవతి అయిన తర్వాత పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు అని సమ్మక్క నిలదీయడంతో ఆమెను ఎలాగైనా చంపేయాలని ఉద్దేశం తో పథకం ప్రకారం ఆమెను శనివారం రోజున సాయంత్రం అడవి ప్రాంతానికి తీసుకువెళ్లి ముక్కు మూసి కొట్టి చంపిన నిందితుడు కేర్కార్ జలపతిని కాగజ్నగర్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వహీద్ ఉద్దీన్ అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. పెంచికల్పేట్ మండలం జైహింద్ పూర్ గ్రామానికి చెందిన నిందితుడైన జలపతి తండ్రి నానయ్య 33 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా మృతురాలైన సమ్మక్కను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతి చేశాడని అన్నారు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు అని మృతురాలైన సమ్మక్క నిలదీయడంతో ఆమెను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పథకం ప్రారంభించి శనివారం రోజున సాయంత్రం జై హింద్ పూర్ అడవి ప్రాంతానికి తీసుకు వెళ్లి అక్కడ ముక్కు మూసి కొట్టి చంపాడని ఒప్పుకోవడంతో సమ్మక్క ను దారుణంగా హత్య చేసి చంపిన నిందితుడు కేర్కార్ జలపతి పై కేసు నమోదు అనంతరం దర్యాప్తు ప్రారంభించి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన డీఎస్పీ వహీద్ ఉద్దీన్

# వీధి దీపాలు ఏర్పాటు



**జన్నారం,మార్చ్18(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని కామన్ పెల్లి గ్రామంలో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉప సర్పంచ్ తేజావత్ భరత్ నాయక్ లు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు లేక మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోని ప్రధాన కూడళ్లతో పాటు పలు కాలనీల్లో వీధి దీపాలు ఏర్పాటు చేశామని, గ్రామాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ కరుణ,వార్డ్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు

# రహదారి దుస్థితిపై జాతీయ రహదారిపై ధర్నా

పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ ప్రయాణాలు కష్టతరంగా మారడంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండి రోడ్ చాలా అధ్వాన్న స్థితికి చేరుకుందని, ఎన్నిసార్లు ధర్నాలు నిర్వహించినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు హామీలు ఇవ్వడం తప్ప కార్యాచరణలో ఎలాంటి పురోగతి కనిపించలేదని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణ ప్రజలు జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ ఆందోళన కారణంగా రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి పనులు ప్రారంభించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. నాయకులు, అధికారులు మేల్కొని తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖమన గ్రామంలో 5వ వార్షికోత్సవ ఆధ్యాత్మిక సత్సంగ ఘనంగా నిర్వహణ

**ఖమన గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగి భక్తుల ఆధ్యాత్మిక ఆనందం**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 18 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఖమన గ్రామంలో బుధవారం రోజున శ్రీ శ్రీ శ్రీ పరమ హంస సద్గురు ఫులాజీ బాబా ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవ ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ ప్రవచన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో, బాబా గారి తనయుడు శ్రీ కేశవ్ రావ్ దాదా ముఖ్యప్రవచనాన్ని ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, మనలోని చెడు గుణాలను తొలగించాలంటే బాబా గారి సూచనల ప్రకారం ధ్యాన మార్గంలో నడవడం, చెడు వ్యసనాల నుండి దూరంగా ఉండడం అత్యంత ముఖ్యమని వివరించారు. కార్యక్రమంలో బాబా గారి అమృత వాణి ఆధ్యాత్మిక రూపంలో వినిపించబడింది. ఈ సత్సంగ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లోబడే లావు కుమార్, ఫులాజీ బాబా భక్తులు, వివిధ ధ్యాన కేంద్రాల అధ్యక్షులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. విశేషంగా, స్థానిక భక్తులు మరియు యువత తీవ్రంగా ఆకర్షితులై, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందారు. కార్యక్రమం పూర్తయిన తరువాత, భాగస్వాములందరికి బాబా గారి ఆశీస్సులు అందించబడ్డాయి.ఈ కార్యక్రమం డోకే భీం రావు , టెంకే భీం రావు డోకే సురేష్. డోకే వీలాష్. నాగోసే ఆనంద్ రావు. గౌరు. కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు ,



# యువత.. దేశ భవిత



**బోథ్, మార్చి 18 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈగల్ ఫోర్స్ తెలంగాణ ప్రత్యేక బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక అధికారి డీఎస్పీ సోమనాథన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అణిచివేతనే మొదటి కవచం అని గ్రామాల్లో యువత వ్యసనాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని వాటికి అడ్డుకట్ట పడాలంటే ప్రజల సహకారం తోనే సాధ్యం అని అన్నారు. అనంతరం బోథ్ ఖసిఐ గురు స్వామి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం తోనే భవిష్యత్ కీ బాటలు అని వ్యసన కార్యక్రమాల పట్ల తమకు సమాచారం అందించి మార్పు కీ భాగస్వామ్యం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వామి,ఉప సర్పంచ్ రమణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, యువకులు వెండి సోమేశ్వర్, అబ్దుల్, పృథ్వి, గ్రామస్థులు పెద్దలు పాల్గొన్నారు.

# యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

**సిఐ రమేష్ - ఎస్సై ఇమ్రాన్ ఖాన్**



**నేరడిగొండ మార్చి 18( ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు రాష్ట్రవ్యాప్త మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఈరోజు నేరడిగొండ, వడ్డూర్, తేజాపూర్ మరియు కోర్టికల్ (బి) గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలు, యువత మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. డీఎస్పీ శివ నాయుడు, ఇచ్చోడ సీఐ రమేష్, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యపరంగా సామాజికంగా ఆర్థికంగా అనర్థాలు కలుగుతాయని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతరం తమ అమూల్యమైన భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తు జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

# సమన్వయంగా శాంతియుతంగా పండగలు నిర్వహించుకోవాలి

**ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ వెల్లడి**



**ఖానాపూర్ మార్చి 18 (ప్రజా జ్యోతి )::** కుల మతాల కతితంగా సమన్వయంగా శాంతియుతంగా పండగలు నిర్వహించుకోవాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ అన్నారు హైందవ హిందూ సనాతన సంప్రదాయ ప్రకారం ఉగాదితో పాటు రానున్న రోజుల్లో శ్రీరామనవమి,ద ముస్లిం మైనార్టీల పవిత్ర రంజాన్ పండగలను పురస్కరించుకొని సీఐ అజయ్ కుమార్ సున్నిత వ్యవహారాలను జటిలం చేయకుండా ఇరు వర్గాలు శాంతి సమన్వయంతో మెలిగి పండగ ఉత్సవాల్ని జరుపుకొని కుటుంబాల్లో కలిమి మెలిగి ఉండాలని కోరారు మతాల కతితంగా సోదర సోదరి భావాన్ని పెంపొందించుకొని తమ తమ ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు ఇటీవల జరిగిన చిరు సమస్యలను తిరిగి పునరావృతం కాకుండా చట్టాన్ని చేతిలోకి తీసుకోకుండా ఏవైనా విషయాలు తమ దృష్టికి వస్తే తమను నేరుగా కానీ ఫోన్లో సంప్రదించినట్లయితే వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చట్టరిత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు చట్టం ఏ కులానికి ఏ మతానికి చుట్టం కాదని శాంతి భద్రతలే తమ పరిరక్షణగా మెలుగుతున్న పోలీసుల పట్ల కూడా ప్రజలు సమన్వయంతో మెలిగి సహకరించాల్సిన, ప్రవర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అజయ్ కుమార్ తెలిపారు ఈ మేరకు రంజాన్ శ్రీరామనవమి సందర్భంగా పూర్తిస్థాయిలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు శాంతి భద్రతలకు భంగం కలగకుండా పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే మూడు టీములుగా ఒక్కోటిమ్ కు ఒక ఎస్ఐ తో పాటు ఇతర సిబ్బందిని నియమించి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు

# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

# సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రె

**సిరికొండ మార్చి 18 ప్రజా జ్యోతి :** మంగళవారం రోజు సిరికొండ మండల కేంద్రంలో ప్రజావేదికలో నిర్వహించిన ప్రజా పాలన 99 భాగంలో మాదే కాదు రావాలా వ్యతిరేకత అవగాహన సదస్సులు ముఖ్య అతిథిగా డి.ఎస్.పి హేమంత్ రెడ్డి పాల్గొన్నారు మా దగ్గర వాళ్లకు దూరంగా ఉండాలని ఎవరన్నా గంజాయి వంటి చెట్లను పెంచినట్లయితే మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని చెడు అలవాట్లకు యువత బానిస కాకూడదు ఈ కార్యక్రమంలో కేజీవీపీ స్కూల్ విద్యార్థులు డిప్యూటీ తాసిల్దార్ ఉపేందర్ ఏపీవో సంతోష్ ఎస్సై పూజ మేడం సిరికొండ గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి ఉపసర్పంచ్ తోకల రాజు సిరుకొండ యువకులు గ్రామస్తులు పదార్థాలు పాల్గొన్నారు



# పర భవనామ సంవత్సరమా సంతోషంగా నీ ప్రవేశానికి స్వాగతాలు

**నేరడిగొండ మార్చి 18 (ప్రజాజ్యోతి):** గడిచిన సంవత్సర గతమంతా యుద్ధ భయాలు,వి ప్రకృతి ప్రకోపాలు పంట నష్టాలు. జీవిత కష్టాలు



- ఎన్నో ఎన్నెన్నో,వి
- పరక్రమముతో వాటిని ఎదురొడ్డాలి
- పరాభవమైన ప్రతిఘటించి నిలబడాలి
- ఈ ఏడు అందరి హృదయ ఎదలో శుభాలు వెల్లి విరియాలి.వి.వి.వి
- సుఖ సంతోషాలు గడప గడపను తట్టాలి.వి
- ఆనంద శాంతి పుష్పాలు వికసించాలి.వి
- యుగయుగాల ఆదివి,వి
- తెలుగు సంవత్సర ఆరంబానివి.వి.వి
- ఉగాదిగా మా ముందు నిలిచే నీవు.వి
- వసంత రుతు ఆకుపచ్చ అందానివి.వి.వి
- కోకిలమ్మ తీయని గానాల పలకరింపు నీవు.వి
- రైతుల ఇంటింటా మామిడి తోరణాల సింగారింపు నీవు.వి
- తీపి బూరెల తీయని దానివి నీవు.వి.వి
- ఆరు రుచుల మేలవింపు ఉగాది పచ్చడి నీవు.వి.వి
- ఆదాయ వ్యయ అవమాన గౌరవాల భవిష్యత్ బాగోగుల పంచాంగ శ్రవణానివి.వి.వి.వి
- మా ఆది పండుగగా నిన్ను ఆనందంగా ఆదరించి స్వాగతిస్తున్నాం.
- తెలియని భయమేందో, మమ్ముల వెంటాడుతుంది.వి
- మానవత్వం చచ్చిన మానవ మృగాల మధ్య మమ్ముల నిలబెడుతున్నావు.వి
- ప్రపంచ యుద్ధ వాతావరణాల మధ్య మానవుల నిలబెడుతున్నావ్.వి.వి
- మా ఉరుకుల పరుగుల జీవితాన్ని పరీక్షిస్తున్నావ్.
- యుద్ధ కాలసర్పాన్ని,వి
- మానవ మృగ రాక్షస తెంపరితనాన్ని,వి
- కాల విష నాగు వై కాటు వేయి.వి.వి.వి
- మంచి ఎవరో చెడ్డ ఎవరో పరీక్షించు.వి
- తప్పులుంటే శిక్షించు.
- మంచి వాళ్ళని ఎప్పుడు రక్షించు.
- (వి గడ్డం భీమ్ రెడ్డి,వి కుమారి)

### వింధ్య పాఠశాలలో ఉగాది సంబరాలు

**సారంగాపూర్, మర్చి 18,ప్రజా జ్యోతి :** మండలంలోని వింధ్యా పాఠశాలలో బుధవారం నాడు ఘనంగా ఉగాది పండుగ వేడుకలు జరిగాయి. ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రమేష్ , ఉగాది పండుగ యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితంలోని ఎత్తుపల్లాలను, కష్టసుఖాలను సమభావంతో స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తాయని తెలిపారు. కొత్త సంవత్సరం, కొత్త ఆశలతో పాటు, జీవితాన్ని ఎదుర్కొనే స్ఫూర్తిని కూడా అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులందరి భాగస్వామ్యంతో, పాఠశాల యాజమాన్యం సాంప్రదాయ పద్ధతిలో షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేశారు. తయారు చేసిన పచ్చడిని విద్యార్థులందరికీ పంచారు. ఈ పచ్చడిని రుచి చూడటం ద్వారా విద్యార్థులు పండుగ స్ఫూర్తిని పొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుర్ర నవీన్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్, శ్రీనివాస్ గౌడ్, భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య, పల్లవి, మంజుల, స్రవంతి, సులోచన, సంధ్యారాణి, గౌతమి, సోని, దివ్య, హారిక, రాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.



## “ఆర్జీయూకేటీ వి.సి.కి మద్దతుగా నిలిచిన టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల జేఏసీ

**బాసర మార్చి 18 (ప్రజా జ్యోతి) :** ఆర్జీయూకేటీ బాసరలో గత కొంతకాలంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఆర్జీయూకేటీ బాసర టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల జేఏసీ సమావేశమై ప్రస్తుత స్థితిగతులను తీవ్రంగా ఖండించారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలని సదుద్దేశంతో వారికి బంగారు భవిష్యత్తును అందించాలని ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం విశ్వవిద్యాలయం పై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఉద్యోగులందరూ ముక్తకంఠంతో ఖండించారు. ఎంతో నిబద్ధతతో అహర్నిశలు శ్రమిస్తూ సేవలందిస్తున్న ఉపకులపతి, ఓ.ఎస్.డి.లకు తమ నైతిక మద్దతును సంపూర్ణంగా ప్రకటిస్తున్నామని ఉద్యోగుల జేఏసీ ఈ ప్రకటనలో తెలియజేసింది. ఎంతోమంది గ్రామీణ పేద విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఆర్జీయూకేటీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని వారు స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు డాక్టర్. బి. ఉపేందర్ రావు, డాక్టర్. బి. విజయ్ కుమార్, మంద సతీష్ కుమార్, డాక్టర్. కే. కృష్ణ ప్రసాద్, వసంత బాబు, యు.ముత్యం, బి.రాజేష్, ఎస్ తులసిరామ్, బి.రవి కుమార్, ఎం .బి.ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణ విద్యాలయంలో ముందస్తు ఉగాది వేడుకలు

**బాసర మార్చ్ 18 (ప్రజా జ్యోతి):** బాసర మండలంలోని నాగభూషణ పాఠశాలలో బుధవారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణలో పచ్చటి తోరణాలతో మండపమును ఏర్పాటు చేశారు. వేద పండితులు నాగేష్ అప్ప ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణల మధ్య శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా పాఠశాలలో కలశ పూజ, శివలింగానికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. ఉగాది రోజు సెలవు రోజు రావడంతో ముందస్తుగా పాఠశాల ఆవరణలో పండగ వాతావరణం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జారికొటే బాబురావు మాట్లాడుతూ.. ఉగాది పచ్చడి తయారు చేసే విధానం ,ఉగాది యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ పాఠశాల ఆవరణలో ఉగాది సంబరాలు జరుపుకోవడంతో విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను, ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలుసుకుంటారని అన్నారు. అందుకే ప్రతి పండగను పాఠశాలలో విద్యార్థులతో జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో షడ్రుచులు గల ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సులోచన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ‘ఇఫ్తార్’ విందులు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఖానాపూర్ మార్చ్ (ప్రజా జ్యోతి ) :** భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా ఇఫ్తార్ విందులు ఉపయుక్తమవుతాయని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యతకు ఇటువంటి వేడుకలు ప్రతీకలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో తాను బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అనేక కార్యక్రమాలు చూసినా, ఇంత సక్రమంగా, క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చూడటం ఆనందంగా ఉందని అన్నారు. ఏ కార్యక్రమమైనా ఇలాంటి ఘనతతో నిర్వహిస్తేనే అది అందరికీ చిరస్మరణీయంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి గెట్-టు-గెదర్ కార్యక్రమాలు కేవలం విందు కోసం మాత్రమే కాకుండా, అధికారుల మధ్య, ప్రజల మధ్య ఉన్న దూరాలను తగ్గించడానికి వేదికలుగా ఉపయోగపడతాయని తెలిపారు. అధికారుల మధ్య సత్సంబంధాలు పెంపొందితే జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని చెప్పారు. రంజాన్ మాసం పవిత్రతను ప్రస్తావిస్తూ, ఇది ఆత్మశుద్ధి, నియమ నిష్ఠలకు ప్రతీక అని, నెల రోజుల పాటు పాటించే క్రమశిక్షణను జీవితాంతం కొనసాగించాలని సూచించారు.



కుల, మత భేదాలు పక్కన పెట్టి, తోటి మనిషికి సహాయం చేయడం ప్రతి మతం చెప్పే ప్రధాన సందేశమని స్పష్టం చేశారు. జిల్లాలో బతుకమ్మ, రంజాన్, ఉగాది వంటి పండుగలను అన్ని వర్గాల ప్రజలు కలిసి జరుపుకోవడం మన సంస్కృతిలోని ఐక్యతకు నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు, జిల్లా ప్రజలకు ఉగాది ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టరేట్ మహిళా సిబ్బందికి పంచాయతీ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చీరలను కలెక్టర్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు

**జిల్లా ఎస్పీ జానకి షర్మిల**



**బాసర .మార్చి18 (ప్రజా జ్యోతి):** బాసరలో విద్యార్థులను పోలీసులు దూషించారని సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు ప్రస్తుతం వైరల్ అవుతున్న వీడియోలో వినిపిస్తున్న వాయిస్ పూర్తిగా అబద్ధం,ఆ వీడియో లో ఉన్న వాయిస్ మార్ఫింగ్ చేసి, తప్పుదారి పట్టించేలా కావాలని రూపొందించారాని.కావున విద్యార్థులు, ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.ఇలా మార్ఫ్ చేసిన వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం, వైరల్ చేయడం వంటి చర్యలు చేపట్టడం చట్టపరంగా శిక్షార్హం. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఎస్పీ జానకి షర్మిల స్పష్టం చేశారు ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, అసత్య ప్రచారాలను ప్రోత్సహించవద్దని ఎస్పీ జానకి షర్మిల పత్రిక ప్రకటనలో తెలిపారు

## పాఠశాల లో ఉగాది వేడుకలు



**బాసర. మార్చి 18 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో బుధవారం ముందస్తు స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది వేడుకలు సాంప్రదాయ పద్ధతిలో పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులు, చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో, పాఠశాలలను మామిడి ఆకుల తోరణాలు, రంగోలీలతో అలంకరించారు. అనంతరం శ్రీ పాప హరేశ్వర ఆలయ పురోహితులు నాగేష్ శ్రీ జ్ఞాన సరస్వతి మహాలక్ష్మి,మహాకాళి, శివపార్వతులకు ప్రత్యేక అభిషేకం అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేసి, షడ్రుచుల ప్రాముఖ్యతను మరియు తెలుగు నూతన సంవత్సరం విశిష్టతను వివరించారు.



# అరిష్టాలు తొలగి శాంతి సౌభాగ్యాల మేరకే యజ్ఞ హోమాలు

**పంచముఖ ఆలయంలో చతుర్మాతోత్సవం**

**వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ**

**ఖానాపూర్ మార్చ్ 18 (ప్రజా జ్యోతి )** గ్రామాల్లో అరిష్టాలను తొలగించి శాంతి సౌభాగ్యాలు కలగజేసి ఆయురారోగ్యాలు ప్రసాదించే కలియుగ దైవం పొలిమేర దేవుడు ఆంజనేయ స్వామివారెనని వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ అన్నారు ఉత్తర వాహిని గౌతమి నది తీర ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల సంకట మోచన కార్యసిద్ధి పంచముఖ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో బుధవారం చతుర్ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు గత నాలుగు మాసాల క్రితం పంచముఖ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట జరిపిన సందర్భంగా స్వామివారి కరుణాకటాక్షాలు పెంపొందించేందుకు శాంతి సౌభాగ్యాలు కలిగినందుకు ప్రతినెల నిర్వహించే మాస ఉత్సవాలు 12 మాసాలుగా నిర్వహించడం జరుగుతుందని పండితులు సందీప్ శర్మ అన్నారు మాస ఉత్సవం సందర్భంగా ఉదయాన్నే పంచముఖ హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృత అభిషేకం జరిపి స్వామివారిని అలంకరించి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు తిరునగరి నందకిషోర్ ఆచార్యులు అందించారు అనంతరం యజ్ఞంలో భాగంగా విఘ్నేశ్వర నవగ్రహ హనుమాన్ మృత్యుంజయ మన్యు సూక్తములచే నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి రమా వెంకటేశ్వర్లు



మంత్రరాజం అన్నపూర్ణ దేవేందర్ మదిరే లక్ష్మీ రాజేశ్వర్ ఎడ్ల రాజేశ్వర్ తుమ్మలపల్లి సుజాత లక్ష్మణ్ లతోపాటు తదితర దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షపరులతో పాటు వందలాది భక్తులకు అందచేశారు ఈ కార్యక్రమంలో తోట హనుమంతు సింగ్ ప్రవీణ్ కుమార్ బాల సంకుల రాజేందర్ తుమ్మనపల్లి శ్రీరామ్ హనుమాన్ దీక్ష పరులు మంత్ర రాజ్యంశ్యామ కృష్ణ ప్రసాద్ గుగ్గిళ్ళ రాజేందర్ లవన్ కుమార్ దుర్గి అజయ్ కుమార్ పాల్గొన్నారు

# అనారోగ్యం తో త్రిబుల్ ఐ టి విద్యార్థినీ మృతి

**ఆదిలాబాద్ బ్యూరో, బాసర, మార్చి 18, (ప్రజా జ్యోతి):** బాసర త్రిబుల్ ఐటీలో మరో విద్యాకుసుమం నేలరాలింది. దఆరోగ్యం బాగోలేదని కళాశాల ఆసుపత్రికి వెళ్లగా అక్కడ ప్ర థమ చికిత్స అందించారు. విద్యార్థిని పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. హైదరాబాదు లో చికిత్స పొందుతూ ఆ వి ద్యార్థిని మంగళవారం మృతి చెందింది. నామాత్రంగా ట్రీట్మెం ట్ చేసి సకాలంలో సరైన ట్రీ ట్మెంట్ అందించకుండా హైద రాబాదుకు పంపించి విద్యార్థి ని మృతికి కారణమయ్యారని విద్యార్థిలు ఆగ్రహం వ్యక్తం చే శారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఆ విద్యార్థిని మం గళవారం కన్నుమూసింది. బాసర త్రిబుల్ ఐటీ లో పి యుసి సెకండియర్ చదు వు తున్న మెదక్ జిల్లా రామ చం ద్రాపురానికి చెందిన మల్లె పూ డి తేజస్విని మృతి చెందింది. తేజస్విని మృతి పై విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆగ్ర హంవ్యక్తం చేశారు. ఏబీవీపీ, ఓయు జెఏసి, ఎస్ఎఫ్ఐ వి ద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడి ఆందోళనకు దిగా యి. బాసర త్రి బుల్ ఐటి క ళాశాల వీసీ ఆఫీస్ ముందు బైఠాయించి టి ఎస్ ఏఎస్ సం ఘం విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.తేజస్విని మృతికి అన్ని రకాలుగా ప్రభు త్వం, కళాశాల అధికారులు పూర్తి బాధ్యత వహించాలని, డిమాండ్ చేశారు. ఆర్ జేయు కే టి విద్యార్థుల ఆందోళనతో అట్టుడికింది. నిర్మల్ జిల్లా ఎ స్పీ జానకి షర్మిల తన పోలీస్ బలగాలతో ఆర్జెయుకెటి ని సందర్శించి పరిస్థితిని చక్కది ద్దారు. ఆయనప్పటికీ విద్యా ర్థుల ఆందోళనలు కొనసాగా యి. మరోవైపు విద్యార్థిని మృ తి పై ప్రగాఢ సంతాపం తెలి యజేస్తూ విద్యార్థుల నిరసన లు వెల్లువెత్తాయి. దీనికి నైతి క బాధ్యత వహిస్తూ కళాశాల విసి గోవర్ధన్ రాజీనామా చేశా రు. విసీ రాజీనామాను ఆమో దించాలని ఒకవైపు విద్యార్థు లు, విద్యార్థులు సంఘాలు, డిమాండ్ చేస్తుండగా మరో వై పు విసీ రాజీనామాను ఆమో దించవద్దని ఉద్యోగులు డి మాండ్ చేశారు. బాసర ఆర్జే యుకేటీ వైస్ చాన్స్ లర్ పద వికి రాజీనామా ఆమోదిం చ వద్దని, రాజీనామాలు వెనక్కి తీసుకోవాలని ఉద్యోగ సంఘా లు చేశాయి, విసి గోవర్ధన్ 24/7 క్యాంపస్ లో విద్యార్థు ల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడుతూ క్యాంపస్ అభివృద్ధి కి పాటుపడుతూ అంకితాభా వంతో సేవలంది స్తున్నారని అన్నారు. బాసర వి.సి. గోవర్ధ న్ కు తామంతా మద్దతుగా ని లిచామని, విద్యార్థిని మృతి లో విసి ప్రమేయం ఏమాత్రం లేదని, రాజీనామా ఆమోదిం చ వద్దంటూ మీడియా ముం దు బాసర ఆర్ జే యు కే టి ఉద్యోగ సంఘాల ప్రతినిధు లు, టీచింగ్, నాన్ టీచింగ్ సి బ్బంది పేర్కొన్నారు.

**రాజీనామా ఉపసంహరణ**

విద్యార్థిని మృతికి నైతిక బా ధ్యత వహిస్తూ ఆర్ జే యు కే టి వైస్ ఛాన్స్ లర్ గోవర్ధన్ చే సిన రాజీనామాను ఉపసం హరించుకున్నారు. విద్యార్థిని మృతికి బీసీ ఏమాత్రం బా ధ్యుడు కాదని ఉద్యోగ సం ఘాలు ఆందోళనకు దిగడంతో పాటు,ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయడం పట్ల విసి తన రాజీనామాను ఉప సంహ రించుకున్నట్లు తెలుస్తోంది.



# విద్యార్థిని మృతికి అవినీతి అనకొండ గోవర్ధన్ విధానాలే కారణం

**ఓయు జెఏసి అధ్యక్షులు సర్ధా ర్ వినోద్ కుమార్**



**ఆదిలాబాద్ బ్యూరో,బాసర, మార్చి 18, (ప్రజా జ్యోతి):** బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని మల్లిపూడి తేజస్వనీ మృతికి ఆ కళాశాల విసి గోవర్ధన్ వి ధానాలే కారణమని ఓయు జెఏసి అధ్యక్షులు సర్దార్ వినో ద్ కుమార్ ఒక ప్రకటనలో ఆ రోపించారు. విద్యార్థిని తేజ స్విని మృతి యూనివర్సిటీ యాజ మాన్యమేనని, తనకు సకాలంలో ట్రీట్ మెంట్ అం దించడం లో యూనివర్సిటీ యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యిందని పేర్కొన్నారు.తా ను అనారోగ్యం తో ఇబ్బంది పడుతూ హెల్త్ సెంటర్ కు పో తే ఇబ్బందినీ గమనించకుం డా మంచి ట్రీట్మెంట్ కోసం పెద్ద హాస్పిటల్ కు తీసుకెళ్లి వైద్యం అందించాలి అనే సోయి లేని వీసీ గోవర్ధన్ టెక్ పెస్ట్ లలో ఫొటోలు వైర ల్ చేసుకుంటూ నిండు ప్రాణాన్నీ బలిగొన్నాడ ని ఆరోపించారు. సకాలంలో పెద్ద హాస్పిటల్ కు తరలించి వైద్యం అందిస్తే విలువైన ప్రా ణం కాపాడే వాళ్ళం అని పే ర్కొన్నారు. వ్యక్తిగత లబ్ధి, డ బ్బుల సంపాదన పక్కన పెట్టి వీసీ విద్యార్థుల ప్రాణాలు కా పాడే ప్రయత్నం చెయ్యాలని సూచించారు. మెరుగైన స్థా యిలో వైద్యం అందించే పరి కరాలు ముఖ్యంగా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రయోజకు లు అవుదామని బాసర ట్రిపు ల్ ఐటీకి వస్తె శవాలుగా మారి ఇంటి కి వెళ్లడం అత్యంత దు రదృష్ట కరశీ అని ఆవేదన వ్య క్తం చేశారు“ విద్యార్థుల ప్రాణా లు కాపాడాలని, మరణించిన విద్యార్థిని మల్లిపూడి తేజ స్వి నీ కుటుంబానికి యాభై లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా బాసర ట్రిపుల్ ఐటీ యాజ మాన్యం ప్రకటించాలని డి మాండు చేశారు. విద్యార్థిని మృతికి ఇంచార్జీ వీసీ గోవర్ధన్ విధానాలే కారణం అని, యూ నివర్సిటీనీ నడపడం చేతకాక పోతే అవినీతి చక్రవర్తి గోవర్ధ న్ వెంటనే రాజీనామా చేయా లని, తనకు ముడుపులు ఇ చ్చి మెస్ కాంట్రాక్ట్ లు తీసుకు న్న వారికి రక్షణ కోసం డైలీ చ క్కర్లు కొట్టే ఇంచార్జీ వీసీ గో వ ర్ధన్ కు విద్యార్థులకు సరియైన ట్రీట్మెంట్ అందించాలని గానీ వారి మరణాల మీద ఎందుకు పట్టింపు లేదో సమాధానం చె ప్పాలని డిమాండ్ చేశారు. నీ ముసుగు తొందర్లోనే తొలగి స్తాం అని, బాసర ట్రిపుల్ ఐటీ నీ కాపాడు కుంటాం అని ఒక ప్రకటనలో ఓయు జెఏసి అ ధ్యక్షులు సర్ధార్ వినోద్ కుమా ర్ హెచ్చరించారు.

## హంస వాహిని విద్యాలయంలో ఉగాది వేడుకలు



**బాసర మార్చ్ 18 (ప్రజా జ్యోతి):** బాసర మండలంలోని హంసవాయి ని పాఠశాలలో బుధవారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణలో పచ్చటి తోరణాలతో మండపమును ఏర్పాటు చేశారు. వేద పండితులు ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణల మధ్య శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా పాఠశాలలో కలశ పూజ, శివలింగానికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. ఉగాది రోజు సెలవు రోజు రావడంతో ముందస్తుగా పాఠశాల ఆవరణలో పండగ వాతావరణం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఓంకార్ మాట్లాడుతూ.. ఉగాది పచ్చడి తయారు చేసే విధానం ,ఉగాది యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తూ పాఠశాల ఆవరణలో ఉగాది సంబరాలు జరుపుకోవడంతో విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను, ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలుసుకుంటారని అన్నారు. అందుకే ప్రతి పండగను పాఠశాలలో విద్యార్థులతో జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో షడ్రుచులు గల ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 18, (ప్రజా జ్యోతి):** సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలను, వార్డు లను గంజాయి రహితంగా తీ ర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లో భాగంగా బుధవారం జిల్లా కేం ద్రంలోని సెంట్రల్ (టీఎన్జీవోస్) గార్డెన్ లో మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యత పై పోలీ సు శాఖ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన అవగాహన సద స్సులో ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో భాగంగా పోలీస్, ర వాణా, వైద్య, ఇతర శాఖల అ ధికారులు మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ప్రాము ఖ్యతపై అవగాహన కల్పించా రు.ఈ సందర్భంగా కలెక్టర్ రా జర్షి షా మాట్లాడుతూ యువ త డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవి ష్యత్తును నిర్మించుకోవాలని పి లుపునిచ్చారు. సమాజంలో నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమె రాలు 'మూడవ కన్ను'లా పని చేస్తాయని, ప్రతి ఒక్కరూ వీటి ఏర్పాటుపై అవగాహన పెంచు కోవాలని సూచించారు. సర్పం చులు, కౌన్సిలర్లు తమ పరిధి లోని గ్రామాలను, వార్డులను గంజాయి రహితంగా తీర్చిది ద్దాలని పిలుపునిచ్చారు. గం జాయి సాగు చేసే రైతులపై కఠిన చర్యలు ఉంటాయని, ఇప్పటికే కొంతమంది రైతుల వివరాలను అగ్రికల్చర్ కమిష నర్‌కు పంపి వారి రైతు భరో సా, రుణమాఫీ వంటి పథకా లను నిలిపి వేసినట్లు వెల్లడిం చారు. గ్రామాల్లో బెల్ట్ షాపు లు, అక్రమ మద్యం విక్రయాల పై తీర్మానం చేయాలని కోరా రు. ప్రతి గురువారం 'ఆరోగ్య పాఠశాల'లో భాగంగా విద్యా ర్థులకు యాంటీ డ్రగ్స్ దే నిర్వ హించి అవగాహన కల్పిస్తున్న ట్లు వివరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడు తూ 'అరైవ్ అలైవ్' నినాదంతో



రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. గంజాయి సాగు, విక్ర యాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచే స్తుందని ఆయన స్పష్టం చేశా రు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్ గా మార్చడంలో భాగంగా పో లీస్ శాఖలో ప్రత్యేకంగా 'ఈగ ల్ ఫోర్స్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి సాగు చేస్తే 10 ఏళ్ళ జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరిం చారు. యువత గంజా యికి అలవాటు పడితే వారి జీవి తాలతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధి తుల కోసం రిమ్స్, డవ్ సెంట ర్ల లో కౌన్సిలింగ్, డీ-అడిక్షన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, సర్పంచులు బాధితుల జాబి తా ఇస్తే వారిని మార్చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చా రు. రోడ్డు భద్రత లో భాగంగా' అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వా రా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధ రించాలని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఎ స్పీ సూచించారు. మహిళా భ ద్రత కోసం జిల్లాలో చైల్డ్ మ్యా రేజెస్ (బాల్య వివాహాలు) అ రికట్టడానికి పోలీసు అక్క, షీ టీమ్స్ నిరంతరం కృషి చేస్తు న్నాయని, గత మూడు నెల ల్లో 25 బాల్య వివాహాలను అ డ్డుకున్నామని తెలిపారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్ర జలకు మంత్రి జూపల్లి ఉగాది శుభాకాంక్షలు



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 18, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్ర జలకు పర్యాటక, సాంస్కృతి క శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు 'శ్రీ పరాభవ' నామ ఉ గాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది మన వార సత్వపు పండుగ అని అభివ ర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సం ప్రదాయాలు, కళలు, జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. వ్యవసాయ సంవ త్సరంగా పరిగణించే ఈ ఉగా ది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చా లి అని మంత్రి ఆకాంక్షించా రు. సమృద్ధిగా పంటలు పం డి, ప్రజల జీవితాల్లో సుఖ సం తోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్ప త్తి సంబంధాల్లో పరస్పర సహ కారం ప్రేమాభిమానాలతో పా ల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగా ది గొప్ప పండగ అన్నారు. ప్ర జల శ్రామిక సాంస్కృతిక జీ వనంలో ఆది పండుగగా ఉగా దికి ప్రత్యేక స్థానం ఉందన్నా రు. రైతన్నల సంక్షేమానికి రా ష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృ షి చేస్తోందని పేర్కొన్నారు.వ్య వసాయ రంగ అభివృద్ధితో అ నుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరి పుష్టమైంద ని తెలిపారు. జీవితం కష్టసు ఖాల సమ్మేళనం, ఉగాది ప చ్చడిలోని షడ్రుచుల మాది రి గానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాల న్నారు. శ్రీ పరాభవ నామ సం వత్సరంలో తెలంగాణతో పా టు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని ఆకాంక్షించా రు.



## మొక్కజొన్న రైతులకు మద్ద తు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### గన్ పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎ మ్మెల్యేల ధర్నా

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 18 (ప్రజా జ్యోతి):** మొక్కజొన్న రైతులకు మద్ద తుధర ప్రకటించి, వెంటనే కొ ను గోలు కేంద్రాలు తెరువాల ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి మాండ్ చేశారు. రైతుల సమ స్యలు పరిష్కరించాలని డి మాండ్ చేస్తూ బుధవారం అ సెంబ్లీ సమావేశాల సందర్భం గా హైదరాబాద్ లో గన్ పార్క్ నుండి అసెంబ్లీ ఛాంబర్ వర కు బిఆర్ఎస్ పార్టీ పక్షాన ర్యా లీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బి ఆర్ ఎస్ పార్టీ వ ర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మా జీ మంత్రి హరీష్ రావు, ఆసి ఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తదితర ఎమ్మెల్యేలు పాల్గొ న్నారు.ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేర కు మొక్క జొన్నకు మద్దతు ధ రను వెంటనే చెల్లించాలని, రైతులు ఇబ్బంది పడకుండా తక్షణమే కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించాలని, ఈ కాం గ్రెస్ ప్రభుత్వాన్ని బి ఆర్ ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేశా రు.



## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదు ట ఆందోళన

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 18, (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు కార్మికులు అందాలులకు దిగారు. బుధ వారం ఆదిలాబాద్ ఆర్టీసీ డి పో ఎదుట కార్మికులు ఉద్యో గులు సంయుక్తంగా ఆందోళన చేపట్టారు. విద్యుత్ బస్సులు ప్రజా రవాణా సంస్థ అయినా ఆర్టీసీలకు ఇవ్వాలని, అలాగే బడ్జెట్ లో ఆర్టీసీలకు నిధులు కేటాయించాలని, ఆర్టీసీ లో యూనియన్ల పై ఆంక్షలు ఎత్తి వేసి 2021 2025 వేతన సవ రణ అలాగే ,2017 వేతన స వరణ అలవెన్స్ వెంటనే చె ల్లించాలని తదితర డిమాండ్ల పై ఆదిలాబాద్ డిపో ముందు కార్మికులతో అలాగే ప్రజలతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజినల్ అధ్యక్షులు ఎస్ బి రావు, కార్యదర్శి ఎం. భీమ్ రావు. దేవిదాస్, మహేష్, ఆది లాబాద్ డిపో అధ్యక్ష కార్యద ర్శిలు అశోక్, ఆశన్న, దేవిదా స్, మైపాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నార్నూర్‌లో దాల్, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 18, (ప్రజా జ్యోతి):** గ్రామీణ స్థాయిలో యూనిట్ల ఏర్పాటు వల్ల స్థానిక యువత కు, మహిళలకు ఉపాధి అవ కాశాలతో పాటు ఆర్థికంగా వా రు బలోపేతం అవుతారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నా రు. నార్నూర్ మండలంలోని తడిహత్నూర్ గ్రామంలో బుధ వారం నిర్వహించిన సంపూర్ణ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా, స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన దాల్, మి ల్లెట్ ఫ్లోర్ మిల్ యూనిట్లను ఆయన ముఖ్య అతిథిగా హా జరై ప్రారంభించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ బైఫ్ స్వచ్ఛంద సంస్థ, హెచ్ డి ఎఫ్ సి, హెచ్ ఎస్ బి సి బ్యాంకుల సహకారంతో సుమారు 18 లక్షల రూపాయ ల వ్యయంతో ఈ చిన్నతరహా పరిశ్రమలను మహిళా సంఘా లు నెల కోల్పోయని తెలిపా రు. గ్రామీణ స్థాయిలో ఇటు వంటి యూనిట్ల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు, మహిళ లకు ఉపాధి అవకాశాలు మె రుగుపడతాయని, ఆర్థికంగా వారు బలోపేతం అవుతారని ఆకాంక్షించారు. మహిళలు, రైతులు కలిసికట్టుగా ఇటు వంటి వినూత్న యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని, మా ర్కెటింగ్ సౌకర్యాల కోసం డి ఆర్డీఓ ద్వారా అవసరమైన మ ద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద ఎంపిక చేసిన లబ్ధిదారు లకు ఈ-వెహికల్స్, సోలార్ ఇన్సెక్ట్ ట్రాపర్లు, డ్రిప్ ఇరిగేషన్ కిట్లు, కూరగాయల విత్తనాల ను కలెక్టర్ పంపిణీ చేశారు. అలాగే, దాల్ ఫ్లోర్ మిల్ స భ్యులకు జిల్లా యంత్రాంగం తరపున 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి రవీందర్, తహసీల్దార్ రాజలింగు, ఎంపీ డీవో గంగా సింగ్, నీతి అయో గ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, సర్పంచ్ దిలీప్ రాథోడ్, బైఫ్ ప్రతినిధి సాయి, ఇతర అధికా రులు, గ్రామస్తులు పాల్గొన్నా రు.


ప్రజా జ్యోతి
శ్రీ పరాభవ నామ
సంవత్సరం
పంచాంగము
2026 - 2027
కొత్తదనంతో ఉగాది వచ్చేసింది..
ఈ ఉగాది ప్రతి ఒక్కరికీ కొత్త ఆనందాన్ని,
జీవితంలో శాంతిని ప్రసాదించాలని కోరుకుంటున్నారు..
Happy Ugadi



# 2026 2027 శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ద్వాదశ రాశుల వారికి రాశిపలాలు.




**ఆదాయం - 11** **రాజ పూజ్యం - 02**

**వ్యయం - 05** **అవమానం - 04**

ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న గురు గ్రహం వలన సంవత్సరం అంతా చక్కటి అనుకూల ఫలితాలు ఏర్పడును. ముఖ్యంగా 31 మే 2026 తదుపరి మంచి యోగవంతమైన ఫలితాలు పొందుతారు. ఉద్యోగస్తులకు పదోన్నతి లభిస్తుంది. వ్యక్తిగత జాతకంలో గురు గ్రహం బలంగా ఉన్న నిరుద్యోగులకు చక్కటి ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. ఈ సంవత్సరంలో అక్టోబర్ , నవంబర్, డిసెంబర్ నెలలలో సంతాన ప్రయత్నాలు ఫలిస్తాయి. మేషరాశికి చెందిన విద్యార్థులకు ఈ పరాభవ నామ సంవత్సరం అత్యంత అనుకూల కాలం. వివిధ ప్రవేశ పరీక్షలలో మంచి ఫలితాలు పొందగలుగుతారు. మొత్తం మీద శ్రీ పరాభవ నామ సంవత్సరంలో మేషరాశి వారికి బృహస్పతి వలన లాభములు ఏర్పడును.ఈ సంవత్సరం నూతన అంశాల పట్ల జ్ఞానం పెంపొందించుకుంటారు.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం , శ్రీ హనుమత్ ,వేంకటేశ్వర స్వామి ఆలయాల దర్శనం చేసుకోవటం మంచిది.**




**ఆదాయం - 05** **రాజ పూజ్యం -05**

**వ్యయం - 14** **అవమానం - 04**

ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా అధిక భాగం అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. విద్యా శాఖ లేదా ఉపాధ్యాయ వృత్తులకు సంబంధించిన వారికి ఈ సంవత్సరం బాగా కలసి వస్తుంది. 31 మే 2026 వరకు ఆశించిన విధంగా ధన సంపదను నిలువ చేసుకోగలరు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. 01 జూన్ 2026 నుండి 30 అక్టోబర్ 2026 వరకు ఉన్నకాలంలో మీ జీవన అభివృద్ధికి మీ సోదర వర్గం సంపూర్ణంగా సహకరిస్తుంది. ప్రభావంతమైన స్థానాల్లో ఉన్న మీ సోదర సోదరి వర్గం వలన ఆర్థికంగా లాభ పడతారు. వ్యక్తిగత జాతకం లో గురు గ్రహ బలం లోపించిన లేదా వ్యతిరేకంగా కలిగి ఉన్న వారికి మాత్రం సోదర సోదరి వర్గం వలన సమస్యలు ఎదురగును. 31 అక్టోబర్ 2026 నుండి 23 జనవరి 2027 వరకు గురు గ్రహం వలన అంతగా గొప్ప అనుకూల ఫలితాలు ఉండవు. ముఖ్యంగా విద్యార్థులకు ఈ కాలం పరీక్షా కాలంగా ఉండును. అధికంగా శ్రమించాల్సి వస్తుంది.ఈ కాలంలో భూ సంబంధ క్రయవిక్రయాలు చేయకుండా ఉండుట మంచిది. 24 జనవరి 2027 నుండి 06 ఏప్రిల్ 2027 వరకు గురు గ్రహం వలన తిరిగి చక్కటి అనుకూల ఫలితాలు ఎదురగును. వ్యక్తిగత జీవితంలో సుఖ ప్రదమైన కాలం ఏర్పడుతుంది.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ రాజేశ్వర స్వామి అష్టోత్తర శతనామ స్తోత్ర పారాయణం , ప్రతి సోమవారం శివాలయంలో అభిషేకం చేసుకోవటం మంచిది.ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ గురుదత్త స్తోత్ర పారాయణం ,**




**ఆదాయం - 08** **రాజ పూజ్యం -01**

**వ్యయం - 11** **అవమానం - 07**

ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా అధిక భాగం అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. సంవత్సర ప్రారంభం నుండి 31 అక్టోబర్ 2026 వరకు మిధునరాశి వారు అనుకూలుడైన గురు గ్రహం వలన మిక్కిలి పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. పుత్ర సంతానం కొరకు ప్రయత్నిస్తున్న వారికి వంశాభివృద్ధి ఏర్పడుతుంది. ముఖ్యంగా జూన్, జూలై మరియు ఆగష్టు మాసాలలో ఆరోగ్య పరంగా, భాగ్య సంపదల పరంగా మిక్కిలి అనుకూలత కలిగిన కాలం ఎదుర్కొంటారు. చిరకాలంగా ఎదురుచూస్తున్న విధంగా ధనాన్ని నిలువ చేయగలుగుతారు.వివాహ సంబంధ ప్రయత్నాలు తప్పక ఫలిస్తాయి. 01 నవంబర్ 2026 నుండి 23 జనవరి 2027 వరకు గురువు మిధున రాశి వారందరికీ ప్రతికూల ఫలితాలు ప్రసాదించును. 24 జనవరి 2027 నుండి శ్రీ పరాభవ నామ సంవత్సరం చివరి వరకు గురువు వలన తిరిగి చక్కటి అనుకూల ఫలితాలు లభిస్తాయి. ఆర్థిక సంబంధ విషయాలలో ఆశించిన ప్రయోజనాలు పొందగలుగుతారు.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం , శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాల దర్శనం చేసుకోవటం మంచిది.**

**ఆదాయం - 02** **రాజ పూజ్యం -04**

**వ్యయం - 11** **అవమానం - 07**

ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న ఈసంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. 31 మే 2026 వరకు మీ ద్వారా భారీ ధర్మకార్యములు నిర్వహించబడతాయి. 01 జూన్ 2026 నుండి సంవత్సరం ముగింపు వరకు గురు గ్రహం వలన సంపూర్ణంగా అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. నూతన విద్యలు అభ్యసించాలి అనే కోరిక నెరవేరుతుంది. సర్వదా సంతోషం కలిగిన ఆశాజీవులుగా ఉంటారు. స్త్రీలకూ అదృష్టం వరిస్తుంది. దైవానుగ్రహం వశమున సర్వ సుఖములు ప్రాప్తించును.మీ జీవితంలో అత్యున్నత స్థాయి ని పొందవలెను అనే ఆకాంక్ష తీరుతుంది. కళారంగంలోని వారికి నటనా కౌసల్యం పెరుగుతుంది. మొత్తం మీద కర్కాటక రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో గురు గ్రహం వలన బాగా లబ్ది చేకూరుతుంది.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్ర పారాయణం , శ్రీ అమ్మవారి ఆలయాల దర్శనం చేసుకోవటం మంచిది.**





# 2026 2027 శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ద్వాదశ రాశుల వారికి రాశిపలాలు.

**ఆదాయం - 05** **రాజ పూజ్యం -07**

**వ్యయం - 05** **అవమానం - 07**




ఈ వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా అనుకూల ఫలితాలు ఎదురగును. బృహస్పతి 31 మే 2026 వరకు న్యాయవంతమైన ధన సంపాదన ఆర్జించునట్లు చేయును. ఉన్నత స్నేహ స్వభావం కలిగిన విశ్వాసపాత్రులు అయిన నూతన స్నేహ వర్గం లభిస్తుంది. సింహరాశి మహిళలు తమ భర్తల వృత్తి వ్యాపారములందు అడుగుపెట్టడానికి ఇది మంచి కాలం. మానవతా విలువలు పెరుగుతాయి. 01 జూన్ 2026 నుండి 30 అక్టోబర్ 2026 వరకు బృహస్పతి వలన ఆదాయం కన్నా వ్యయం అధికంగా ఎదురగును.అవివాహిత పురుషులకు ఐశ్వర్యవంతురాలైన జీవిత భాగస్వామి లభిస్తుంది. విదేశే జీవన ప్రయత్నాలు ఈ సంవత్సరం విజయవంతం అవుతాయి. 31 అక్టోబర్ 2026 నుండి 23 జనవరి 2027 వరకు కెరీర్ పరంగా అత్యున్నత స్థాయి పొందు అవకాశములు లభిస్తాయి. ప్రతీ విషయంలో ఉత్తమ ఫలితాలు ఎదురగును. 24 జనవరి 2027 నుండి సంవత్సరం చివరి వరకు దైవానుగ్రహం వలన సుఖప్రదమైన జీవనం పొందుతారు. సొంత గృహ లేదా భూ సంబంధ స్థిరాస్తులు ఏర్పాటు చేసుకొనుటకు ఇది అనుకూలమైన సంవత్సరం.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం , శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాల దర్శనం చేసుకోవటం మంచిది.**

**ఆదాయం - 05** **రాజ పూజ్యం -06**

**వ్యయం - 14** **అవమానం - 03**






ఈ వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.దైవ భక్తి పెరుగుతుంది. కుటుంబ సభ్యుల తీర్థయాత్రలు లేదా విహార యాత్రల కొరకు చక్కటి ఏర్పాట్లు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. ముఖ్యంగా 31 అక్టోబర్ 2026 నుండి శ్రీ పరాభవ నామ సంవత్సరం ముగిసే వరకు సులువైన ధనాదాయం లభిస్తుంది. మొత్తం మీద తులారాశి వారు శ్రీ పరాభవ నామ సంవత్సరంలో బృహస్పతి వలన శ్రేష్టమైన జీవితాన్ని అనుభవిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు నూతన అధికారములు లభిస్తాయి. వ్యక్తిగత జాతకంలో గురు గ్రహ బలం లోపించిన వారు పైన పేర్కొన్న శుభ ఫలితాలను సంపూర్ణంగా పొందలేకపోతారు.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ గురు చరిత్ర పారాయణం , శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాల దర్శనం చేసుకోవటం మంచిది.**

**ఆదాయం - 11** **రాజ పూజ్యం -02**

**వ్యయం - 05** **అవమానం - 06**



ఈ వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరంలో అధిక భాగం అనుకూలమైన మరియు యోగవంతమైన ఫలితాలు ఏర్పడతాయి. సంవత్సరం ప్రారంభం నుండి 31 మే 2026 వరకు బృహస్పతి వృశ్చికరాశి వారికి తీవ్ర ఇబ్బందులు కలుగచేయును. ముఖ్యంగా ఆర్థిక్కంగా చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది. ఆరోగ్య విషయాలలో కూడా జాగ్రత్తగా ఉండవలెను. ఈ రాశి వారు ఈ సంవత్సరం పరిస్థితుల తీవ్రత అనుసరించి గురు శాంతి, జపములు జరిపించుకోనుట మంచిది.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి స్తోత్ర పారాయణం , శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఆలయాల దర్శనం చేసుకోవటం మంచిది.**




**ఆదాయం - 08** **రాజ పూజ్యం -03**

**వ్యయం - 11** **అవమానం - 03**

ఈ వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా అనుకూల ఫలితాలు లభిస్తాయి. 31 మే 2026 వరకు అన్ని విధములా సౌకర్యవంతమైన జీవితాన్ని కలుగచేయును. పేరు ప్రతిష్టలు ప్రాప్తింప చేయును. నూతన వాహన సౌఖ్యమును ఏర్పరచును. స్త్రీలకు సువర్ణ సంబంధ లాభములు ప్రాప్తించును. విద్యార్థులు చక్కటి శ్రమ పట్టుదల ప్రదర్శించెదరు.యువకులు మిక్కిలి న్యాయవర్తనులుగా జీవించి జీవితంలో అభివృద్ధిని మరియు కీర్తిని పొందుతారు. 01 జూన్ 2026 నుండి 30 అక్టోబర్ 2026 వరకు చక్కటి ఆరోగ్యమును అనుభవిస్తారు. ఎదిగిన పుత్ర సంతానం వలన మీ చిరకాల స్వప్నాలు కార్యరూపం దాల్చును. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. ఆర్థికంగా ఈ కాలం మిక్కిలి అనుకూలంగా ఉంటుంది. 31 అక్టోబర్ 2026 నుండి 23 జనవరి 2027 వరకు కన్యారాశి వారికి బృహస్పతి వలన ప్రతికూల ఫలితాలు లభిస్తాయి. 24 జనవరి 2027 నుండి శ్రీ పరాభవ నామ సంవత్సర ముగింపు వరకు కన్యారాశి వారికి బృహస్పతి వలన తిరిగి చక్కటి అనుకూల ఫలితాలు ప్రాప్తించును.

**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం , శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల దర్శనం చేసుకోవటం మంచిది.**





# 2026 2027 శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ద్వాదశ రాశుల వారికి రాశిపలాలు.

**ఆదాయం - 14** **రాజ పూజ్యం -01**
**వ్యయం - 11** **అవమానం - 02**

ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా మిశ్రమ ఫలితాలు ఎదురగును. 31 మే 2026 వరకు బృహస్పతి వలన చక్కటి అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. విద్యార్థులకు బాగా కలసి వస్తుంది. చక్కటి మిత్ర వర్గం లభిస్తుంది. వ్యాపార వర్గం వారికి చక్కటి అభివృద్ధి లభిస్తుంది. పేరు ప్రతిష్ఠలు సంపాదిస్తారు. 01 జూన్ 2026 నుండి 30 అక్టోబర్ 2026 నుండి గురువు వలన ప్రతికూల ఫలితాలు ఏర్పడతాయి. పనియందు శ్రమ అధికం అవుతంది.




**ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతిరోజూ శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం , శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాల దర్శనం**

**ఆదాయం - 02** **రాజ పూజ్యం -01**
**వ్యయం - 08** **అవమానం - 02**




ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు ఉన్న తెలుగు కాల మాన సంవత్సరంలో గురు గ్రహం వలన సంవత్సరం అంతా ప్రతికూల ఫలితాలు ఎదురగును. 31 మే 2026 వరకు గురువు వలన మకరరాశి వారికి కడుపులో మంట లేదా ఉదర మాంద్యం, కీళ్ళ వాతం వంటి ఆరోగ్య సమస్యలు బాధించును. ఆర్థికంగా ఋణ బాధలు ఎదుర్కొనవలసి వస్తుంది. మీరు ఆలోచించు ఎత్తుగడలు కలసి రావు. శరీర దారుడ్యత తగ్గుతుంది. ఇతరులు తమకు చేసిన మేలు మరిచిపోతారు. 01 జూన్ 2026 నుండి 30 అక్టోబర్ 2026 వరకూ బృహస్పతి వలన వైవాహిక జీవనంలో అనుకూలత మినహా మిగిలిన విషయాలలో ఇబ్బందులు కొనసాగును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఈ కాలంలో మీకు ఇష్టమైన సాహసోపేతమైన కార్యములు చేయగలుగుతారు. 31 అక్టోబర్ 2026 నుండి 23 జనవరి 2027 వరకు గురువు వలన మరింత తీవ్రంగా ప్రతికూల ఫలితాలు ఎదుర్కొంటారు. కుటుంబ పరమైన అవసరాల వలన చేతిలో ధనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ కాలంలో ఏ ప్రయత్నం చేసినా అదృష్టం కలసిరాదు. 24 జనవరి 2027 నుండి ఈ సంవత్సరం అంతా ప్రతీ దినం గురు దైవ ఆరాధన చేసుకోవడం మంచిది. అనారోగ్య సమస్యల నుండి బయట పడడానికి ఈ సంవత్సరంలో తరచుగా నవగ్రహ శాంతి జపములు జరిపించుకోనుట మంచిది.

**ఈ రాశి వారు ఈ సంవత్సరం ప్రతిరోజూ హనుమాన్ చాలీసా ,సంక్షిప్త రామాయణం వంటి పారాయణం ,హనుమత్ ఆలయాలు సందర్శించడం మంచిది.**

**ఆదాయం - 14** **రాజ పూజ్యం -01**
**వ్యయం - 11** **అవమానం - 02**

ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు గురు గ్రహం వలన సంవత్సరం అంతా మిశ్రమ ఫలితాలు పొందుతారు. 31 మే 2026 వరకూ చక్కటి శ్రేయస్కరమైన ఫలితాలు పొందుతారు. వైవాహిక జీవన మరియు సంతాన సంబంధ విషయాలలో తప్పకుండా మనోవాంచా ఫలసిద్ధత లభిస్తుంది. గృహంలో సభ్యులందరూ మీకు అనుకూలంగా ఉంటారు. మీ నిర్ణయాలను గౌరవిస్తారు. ఇంట , బయట అధిక గౌరవాభిమనాములు వృద్ధి చెందుతాయి. దైవ సంబంధ విషయాలలో సంతృప్తికర సమయాన్ని గడపగలుగుతారు. కుటుంబంలో అందరు ఆరోగ్యవంతులై ఉంటారు. 01 జూన్ 2026 నుండి 30 అక్టోబర్ 2026 వరకు బృహస్పతి వలన ప్రతికూల ఫలితాలు ఎదురగును. 31 అక్టోబర్ 2026 నుండి 23 జనవరి 2027 వరకు బృహస్పతి వలన తిరిగి చక్కటి అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. ఈ కాలంలో జీవిత భాగస్వామి తరపు నుండి ఆర్థికంగా లాభపడతారు. ఎటువంటి వివాదం అయినా సులువుగా మీకు అనుకూలంగా పరిష్కారం అవుతుంది.24 జనవరి 2027 నుండి శ్రీ పరాభవ నామ సంవత్సరం చివరి వరకు గురువు వలన తిరిగి ప్రతికూల ఫలితాలు పొందుతారు. వ్యావహారికంగా మీ కార్యదక్షత తగ్గుతుంది. స్త్రీలకు లోభత్వం అధికం అవుతుంది. కుంభరాశి వారు శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తరచుగా శనగలు బ్రాహ్మణులకు దానం ఇచ్చుట మంచిది.

**ఈ రాశి వారు ఈ సంవత్సరం సుదరకాండ పారాయణం ,సంక్షిప్త రామాయణం వంటి పారాయణం ,శ్రీ రామ ,హనుమత్ ఆలయాలు సందర్శించడం మంచిది.**




**ఆదాయం - 14** **రాజ పూజ్యం -07**
**వ్యయం - 11** **అవమానం - 02**




ఈ రాశి వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అనగా 19 మార్చ్ 2026 నుండి 6 ఏప్రిల్ 2027 వరకు గురు గ్రహం వలన సంవత్సరం అంతా అనుకూల ఫలితాలు లభిస్తాయి. సమర్ధవంతమైన గృహ యజమానిగా పేరు తెచ్చుకుంటారు. చక్కటి వాహన సౌకర్యం ఏర్పాటు చేసుకుంటారు. స్వ శక్తి తో సర్వ సౌఖ్యములను పొందగలుగుతారు. స్థిరాస్తుల నుండి ధనార్జన పొందగలుగుతారు. సంస్కారవంతమైన జీవనాన్ని కలిగి ఉంటారు. 10 జూన్ 2026 నుండి 15 నవంబర్ 2026 మధ్య కాలంలో మీనరాశి వారు బృహస్పతి వలన మిక్కిలి అదృష్గత అనుభవిస్తారు. ముఖ్యంగా విద్యార్థులకు, విద్యా సంబంధ వ్యాపారములు చేయువారికి ఈ కాలం మిక్కిలి అనుకూల కాలం. 16 నవంబర్ 2026 నుండి 31 జనవరి 2027 వరకు కొంత ప్రతికూల ఫలితాలు ఎదురగును. శత్రువులు ఏర్పడతారు కానీ ఏమి చేయలేరు. 01 ఫెబ్రవరి 2027 నుండి సంవత్సరం ముగింపు వరకు మీనరాశి వారు బృహస్పతి వలన తిరిగి అతి చక్కటి అనుకూల ఫలితాలు పొందుతారు.

**ఈ రాశి వారు ఈ సంవత్సరం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ,విష్ణు ఆలయాలు సందర్శించడం మంచిది.**



**తిరుమల తిరుపతి దేవస్థాన ఆచార్య పురుషులు శ్రీ మాన్ శ్రీ ఉ.వే శ్రీ వీరవల్లి కుమార శ్రీ నివాస రాఘవాచార్యుల ప్రియశిష్యులు.జ్యోతీష్యవాచస్పతి బిరుదాంకితులైన**

**ఇందూర్తి ఆచార్య కళ్యాణ్.**
**జ్యోతీష్యులు ,అధ్యాపకులు ,పురోహితులు.**
**శ్రీ మద్ధర్మపురి లక్ష్మీ నృసింహా వాస్తు ,జ్యోతీష్యాలయం.**

**నిర్మల్ ,**
**9440449535 .**